ఈనాడు

THE HEART AND SOUL OF ANDHRA PRADESH

Thursday, April 29, 2009 10: 31 hrs IST FRONTPAGE


# 'నాట్స్' తెలుగు సంబరాలకు ఏర్పాట్లు

ఫ్లోరిడా: నూతనంగా ఏర్పాటైన నార్త్ అమెరికా తెలుగు సొసైటీ (నాట్స్) ఆధ్వర్యంలో జూలై నెల 2, 3, 4, తేదిలలో ఫ్లోరిడాలోని ఒర్లాండోలో తెలుగు సంబరాలను నిర్వహిస్తున్నట్లు సంఘం మీడియా వ్యవహారాల ఇన్‌చార్జి శ్రీధర్ అప్పసాని తెలిపారు. ఈ ఉత్సవాలకు రాష్ట్రానికి చెందిన పలువురు సినీ, సాహిత్య ఆధ్యాత్మిక రంగాల ప్రముఖులు హాజరు కానున్నారని చెప్పారు. కీరవాణి, జొన్నవిత్తుల, శ్రీకాంత్, సంజన, ఆహుతి ప్రసాద్, కాజల్, నికిత, సాయికుమార్, అలీ, తణికెళ్ళ భరణి, వందేమాతరం శ్రీనివాస్, రాళ్ళబండి కవితాప్రసాద్, కోటా లక్ష్మినరసింహం, స్వామి చిదాత్మనంద తదితరులు హాజరవుతారని శ్రీధర్ తెలిపారు. మరిన్ని వివరాలను ఉత్సవాల వెబ్‌సైట్ www.sambaralu.org లో పొందుపరిచామన్నారు.